# సేవాలాల్ మహరాజ్ విగ్రహన్నీ హైదరాబాద్ లోనే ప్రతిష్టించాలి...

- లేకుంటే 11న సీఎం ఇంటిని ముట్టడిస్తాం

- సేవాలాల్ బంజారా సంఘం

వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్

**తెలంగాణ వీణ/ఖమ్మం, ఫిబ్రవరి 8:**

సేవాలాల్ మహారాజ్ విగ్రహన్ని మద్దిమడుగులో కాకుండా హైదరాబాద్ మహానగరంలో స్థలం కేటాయించి ప్రతిష్టించాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండలం కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో మోతిలాల్ నాయక్ మాట్లాడారు. మద్దిమడుగు ప్రాంతంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం పెట్టడం వల్ల లంబాడ బంజారా సోదరులు దర్శించుకోవడం చాలా కష్టతరమవుతుందని ప్రభుత్వం విగ్రహ ప్రతిష్ట విషయంలో పునరాలోచించాలని కోరారు. స్థల మార్పిడి చేసి హైదరాబాద్ నడిబొడ్డున సేవాలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్టించేలా 11 తేదీలోపు నిర్ణయించాలని, లేనిపక్షంలో సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, జిల్లా కార్యదర్శి నాగరాజు నాయక్ , జాతీయ ప్రధాన కార్యదర్శి దేవుల నాయక్, అభిరామ్ నాయక్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.



# యాడారం అభివృద్ధి బిజెపితోనే సాధ్యం - జూపల్లి నరేష్

వార్డు అభ్యర్థి కృష్ణ గెలుపు కోసం

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

**తెలంగాణ వీణ, అలియాబాద్:**

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు (యాడారం) బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ వార్డు ఇంచార్జ్, బిజెపి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ ఆదివారం వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించారు. యాడారంలో బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని గెలిపించుకోవడం ద్వారా సామాన్యుల సమస్యలు పరిష్కారమవుతాయని నరేష్ పేర్కొన్నారు. యాడారం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే సాధ్యమని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. "మీరు వేసే ప్రతి ఓటు ప్రధాని నరేంద్ర మోదీకి వేస్తున్నట్లుగా భావించి, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. మనకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాబు యాదవ్, శ్రీనివాస్, రామచందర్, కిరణ్, సురేందర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..



# వామ్మో పెద్దపులి సంచారం

- హుస్నాబాద్ నియోజికవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరిక

**హుస్నాబాద్ ఫిబ్రవరి 08 తెలంగాణ వీణ**

నియోజకవర్గంలో వివిధ మండలాలలో చిగురుమామిడి, కోహెడ మండలంలో పెద్దపులి సంచారం వార్త ఇప్పుడు చిగురు మామిడి మండలం స్థానిక గ్రామాలను వణికించేస్తోంది.కొద్దిరోజుల క్రితం సిద్దిపేట ప్రాంతం నుంచి జనగాం వైపు వెళ్లిన పెద్దపులి, మళ్లీ అదే మార్గంలో వెనుతిరిగి ప్రస్తుతం కోహెడ సమీప అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులి కదలికలు చిగురుమామిడి మండల సరి హద్దులకు చేరువలో ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు రానున్న రెండు రోజుల పాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్ల కూడదని అధికారులు గట్టిగా హెచ్చరి స్తున్నారు. ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు, పశువుల కాపరులు అడవి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచిస్తోంది.గ్రామాల్లో రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరుతున్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా పులి అడుగుజాడలు కనిపించినా లేదా పశువులపై దాడి జరిగినట్లు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అటవీ శాఖ వారి సెల్ నెంబర్ 92477 40525 కు వెంటనే సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

# అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ లో మంత్రి విస్తృత ప్రచారం .

- వార్డులలో సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ .
- సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ
- ప్రచారం లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు .
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘన విజయం

**ఆందోల్‌తెలంగాణ వీణ ఫిబ్రవరి 8**

అందోల్ – జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరో వార్డులో ప్రజలతో ముఖాముఖి సమావేశమై వార్డులో ఉన్న సమస్యలపై చర్చించారు. రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టమన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు .ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు , వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, గృహ లక్ష్మి, రేషన్ కార్డుల మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాచకొండ శివ గౌడ్, రొయ్యల శ్రీనివాస్, అక్బర్, సంపత్, జస్వంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

- జాతీయ కమిషన్ చైర్మన్‌లికంకణాల నారాయణ

- సీ ఎం పదవికే ముప్పు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో నారాయణ

- ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో కరెన్సీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**తెలంగాణ వీణ ఖమ్మం ఫిబ్రవరి 08**

తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా రాజకీయ కేంద్రం చక్రం తీపుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలను గద్దె దింపాలన్న గద్దెనెక్కించాలన్న ఈ జిల్లాకే సాధ్యమవు తుందని జాతీయ కమిషన్ చైర్మన్ లికంకణాల నారాయణ అన్నారు ఇక్కడ చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారు సందర్భంగా నారాయణ గారు మాట్లాడుతూ కరెన్సీ నోట్లకు కరపత్రాలకు పోటీ అని వారు అన్నారు మేము కరపత్రాలు పంచుతుంటే వారు కరెన్సీ పంచి ఓటును కొనే ప్రయత్నంలో ఉన్నారు కాబట్టి ఈ ఎన్నికల్లో మా గెలుపు ను ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు సీఎం పదవికి ముప్పు పొంచి ఉందంటే అది మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రదర్శిస్తున్న అతి ఉత్సాహం వల్లనే అన్నారు సీఎం రేవంత్ రెడ్డి గారు జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు ఎందుకంటే ప్రతిజిల్లాలో మాట్లాడుతున్నప్పుడు అతను మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని కరెన్సీ అనే అహంతో మాట్లాడుతున్నాడని వారు దుయ్య పట్టారు సభలో మాట్లాడుతూ. ఈ ఎన్నికల్లో 15 మంది అభ్యర్థులు యువకులు అవకాశం ఇవ్వడంతో పార్టీకి అండగా నిలబడి పోటీలో ఉన్నారు, కాబట్టి సిపిఐ పార్టీ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురాబోతుంది ఆనాడు నల్లమల్ల గిరిప్రసాద్ రజబెల్అలీ మహానుభావులు గుర్తొస్తారు. అలాంటి మహానుభావుల ఆశయాలను మనం బతికించుకోవాలి అంటే మున్సిపాలిటీ చైర్పర్సన్ ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ సిపిఐ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించా లన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అందరూ సమన్వయంతో ముందుకు పోయి విజయ బాటలో నడిపించాలని కంకణాల నారాయణ కోరారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగశీ హేమంతరావు మాట్లాడుతూ గతంలో ఏదులాపురం పంచాయతీలో ఇంతవరకు ఓటమి చూడని పార్టీ సిపిఐ అని వారు గుర్తు చేశారు కాబట్టి నూతనంగా ఏర్పడినటువంటి ఏదులాపురం మున్సిపాలిటీలో మన పార్టీ నుంచి నిలబడినటువంటి మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ ,దండి రంగారావు , చెరుకుపల్లి శ్రీజ, శ్రీ లక్ష్మి , రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పాండురంగారావు , మొత్తం 15 వార్డుల్లో ఎన్నికల బరిలో నిలబడటం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు సమయస్ఫూర్తితో 11 వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో కంకి కోడవలీ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి మన అభ్యర్థులను గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్ గారు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ,యువజన సంఘం నాయకులు ,విద్యార్థి సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









